# చేసిన తప్పుకి శిక్ష అనుభవిస్తున్న అతను మరణాన్ని ఎందుకు ఆహ్వానించాడు?

# మరణమెంత మధురం

''మీకోసం ఎవరో వచ్చారు'' అన్నాడు సెంట్రీ కటకటాల దగ్గరకొచ్చి.

నిర్జీవాత్మల్లా ఉన్న కటకటాల వెనుక మాసిన బట్టలతో ఉన్న శేఖర్ తలపైకెత్తాడు. అతని కళ్లవెనుక జీవంలేదు. ఆ చూపుల్లో జీవితంపట్ల ఆశలేదు. ఏదో ఘోరమైన తప్పు చేశానన్న భావం అతని అణువణువునీ పట్టి కుదిపేస్తుంది.

''జ్యోతి ఆత్మహత్యకు కారకుడని బుజువైనందువల్ల ముద్దాయి శేఖర్‌కు ఒక సంవత్సరంపాటు కారాగార శిక్ష విధించడమైనది''

జడ్జి చెప్పిన తీర్పు అతని కర్ణభేరిలో ఇంకా మ్రోగుతూనే వుంది.

తనవంటి స్త్రీలను వంచించే నయవంచకుడ్ని తాను శిక్షించానన్న తృప్తితో తీర్పు అనంతరం ఊర్మిళ చూసిన చూపు ఇంకా మెదడులోంచి చెరిగిపోలేదు. అన్నిటికన్నా మిన్నగా తాను చేసిన తప్పేమిటో.. తాను పోగొట్టుకున్నదేమిటో... పూర్తిగా అర్థమవుతుంటే అతడి మనసు కుంచించుకుపోతుంది.

''రండి'' అన్న సెంట్రీ పిలుపుకు తేరుకుని చూశాడు. సెల్ తెరిచి వుంది. అయినా అందులోంచి బయటకు రావాలనిపించడంలేదు.

ఎందుకు... ఎందుకు?

ఏమో అది అతడి మనసుకే తెలియాలి.

అప్రయత్నంగానే విజిటర్స్ గ్యాలరీవైపు సెంట్రీ వెనుకగా అడుగులువేశాడు. ఎదురుగా తండ్రి. తనలాంటి దౌర్భాగ్యుడిని కన్నందుకు విచారిస్తున్నవాడు. తనకు శిక్ష పడ్డాక... రెండు రోజులు... నలభై ఎనిమిది గంటలు గడిచేవరకూ తనను చూడడానికి ఎవరూ రాలేదు.

'నాతి చరామి' అని తనతో తాళి కట్టించుకున్న తన జీవిత భాగస్వామి సైతం తనను పలకరించ

రాలేదు. తన చుట్టూ తానిచ్చే పార్టీలకోసం ఈగల్లా వుసిరే మిత్రులు ఏరీ? మొట్ట మొదట మొదటిసారిగా అర్థమయిందతనికి. నిజమేమిటో?

''సుశీల పుట్టింటికి వెళ్లిపోయింది'' అన్నాడు తండ్రి.

తండ్రిగొంతులో బాధ ప్రతిఫలిస్తోంది. ''ఎలా వున్నావురా'' అన్నట్లుగా వున్నాయి తండ్రి చూపులు. శేఖర్ ఏమీ మాట్లాడలేదు. ప్రాణం లేని

మనిషిలా వున్న కొడుకుని ఓదార్చుతూ అన్నాడు ''లాయర్‌తో మాట్లాడాను. హైకోర్టుకి వేద్దామన్నాడు కేసు''

అప్పుడు కదిలాడు శేఖర్. కదిలి తండ్రివైపు చూస్తూ అన్నాడు.

''వద్దు... చేసిన తప్పుకు శిక్ష అనుభవించనీయండి''

ఇంకేమీ మాట్లాడలేదు. మౌనంగా వెనుదిగిరి తన సెల్‌లోకి వెళ్లిపోయాడు. పగలు గడిచిపోతుంది. రాత్రి వస్తోంది.

అయినా ఏదీ నీ తలపుల మరుపు?

నిద్ర రావడంలేదు. ఆలోచన పోవడంలేదు. గతమంతా సినిమా రీలులా కళ్లల్లో కదలాడుతుంది.

ఒక ఊర్మిళ... ఒక సీత... సింధూరి, స్వరాజ్యం, లక్ష్మి, మల్లిక, జ్యోతి, అందరి వదనాలు మస్తిష్కంలో శూలాల్లా గుచ్చుతున్నాయి.

చీకటి పరదాల వెనుక జైలుగదులు నిద్రబోతున్న శ్మశాన వృకాల్లా వున్నాయి. వుండుండి సెంట్రీ అడుగుల చప్పుడు వినబడుతూనే వుంది. ఆ చప్పుడుకంటే అధికంగా మెదడులో హోరు మ్రోగిపోతుంది.

తాను తగలేసి బూడిద చేసిన ఉత్తరం గుర్తుకు వస్తుంది.

ఉత్తరం 'ఆఖరి ఉత్తరం'

తనను ప్రాణంకంటే మిన్నగా ఆరాధించిన జ్యోతి నివేదించుకున్న హృదయవేదన. ఇప్పుడు ఇప్పుడు అర్థమవుతుంది. కళ్లల్లో నీళ్లు వస్తున్నాయి. పశ్చాత్తాపంలా... శాపంలా ఉబికి ఉబికి వస్తున్నాయి కన్నీళ్లు.

బుగ్గలమీంచి జారి నేలరాలే ప్రతి కన్నీటిబొట్టూ అతని మనస్సులో కల్మషాన్ని కడిగేస్తుంది.

కరిగిపోతున్న నిమిషాలు కరగని అతని గుండె శకలాన్ని మరింతగా ఛిద్రం చేస్తూన్నాయి.

''ఒక్కదానికైనా జవాబిచ్చావా?'' అని ప్రశ్నించిన ఉత్తరం తప్ప ఏమీ కనిపించడంలేదు. జైలుగోడలు... కటకటాలు... సెంట్రీ... ఏమీ కనిపించడంలేదు.

తన పాపాలే శాపాలై... దహించివేస్తుంటే అతడి బుగ్గలమీంచి కారే కన్నీరు అతడ్ని పునీతుడ్ని చేస్తుంది. నీవు వ్రాసిన ఉత్తరాన్ని కాగితమనే అనుకున్నానప్పుడు.

ప్రియతమా! అది నీ సంపూర్ణ హృదయమనే నిజం తెలిసినప్పుడు, నీవు ప్రాణం లేని బొమ్మవైపోయావు. ఆకాశంలో విహరించే ఆత్మవైపోయావు. నన్ను నేను దహించుకుంటూ సూక్ష్మమైపోదామనుకుంటే బాహ్యమైన ఈ కటకటాల బంధకాలు నా నిర్ణయాన్ని వినడంలేదు.

చంద్రుడు లేకుండా వెన్నెలుంటుందా? జ్యోతి లేకుండా వెలుగుంటుందా? లేదు లేదు... లేనే లేదు... నీవు లేక వెలుగులేదు. నీవు లేక తలపులేదు. నీవులేక ఊహలేదు. నీవులేక నేనే లేననిపిస్తుంది.

కట్టుకున్న భార్య కనీసం మొహం చూడడానికి కూడా ఇష్టపడనప్పుడు కనిపించకుండా పోయిన నీ విలువేమిటో తెలుస్తుంది. ప్రేమంటే విలువ తెలియనప్పుడు నీవంటే ఏమిటో తెలుసుకోలేకపోయాను. ప్రేమ విలువ తెలిసే సరికి నీవంటూ లేకుండా పోయావు.

ఏదీ? నీవిచ్చిన చిరుముద్ద ఏది? దాని జ్ఞాపకం తప్ప ఆనవాలు ఏదీ? వానలో తడుస్తూ - రోడ్డుమీద నడుస్తూ, చేతిలో చేయివేసిన నీ మధురానుభూతులు తప్ప నీవెక్కడ? నీవు నన్ను నమ్మి ప్రాణంగా ఆరాధించినప్పుడు నవ్వుకున్నాను.

నా కోర్కెలకీ, అవసరాలకూ నిన్నో వస్తువుగా వాడుకున్నాను.

ప్రతి నిరీక్షణా ఓ అనుభవంతో అంతం

అవుతుందన్నావు?

ఇప్పుడు నా నిరీక్షణకు ఎంత అనుభవాన్ని చేకూర్చిపెట్టావు.

నిజం తెలిసేసరికి నన్ను వదిలి, ఈ లోకాన్ని, సమస్తాన్నీ వదిలి, నీవు వెళ్లిపోయావు.

ఇప్పుడు నీవే నేవనిపిస్తుంది. నీ ఊపిరులే ప్రాణ వాయువులనిపిస్తుంది. నీవు లేకుండా నేనుండలేననిపిస్తుంది. నాకోసం నీవు ఎన్ని జ్ఞాపకాల శకలాల్నిమీటావు. నాకోసం నీవుఎన్ని చితికిపోయిన అనుభవాల్ని చవిచూశావు. నిన్ను ఓదార్చడానికి కన్నీళ్లయినా మిగల్చని దౌర్భాగ్యుడిన్ని నేను.

నీ జీవితాన్ని ఆఖరి ఉత్తరంలా మార్చి నిన్ను మరో లోకానికి పంపిన నిర్భాగ్యుడ్ని నేను.

నువ్వు చనిపోయిన విషయాన్ని తెలుసుకుని, నాకు అడ్డు తొలగిపోయావన్న సంతోషం ప్రకటించానేకానీ, నీవు లేవన్న నిజం నా గుండెల్ని పిండి వేయలేదేం?

''వేస్తం!

నీవు లేవన్న నిజం నేడు! ఓ ఎండిపోయిన మోడు!

ఇప్పుడు నిన్నారాధించడానికి మనసుందికానీ, నీవులేవు''

నీవులేని ఈ జగత్తు శూన్యమనిపిస్తుంది. నీ దృష్టిలో వంచకుడినై... నయవంచకుడినైనాను.

నేడు నీ మరణంతో కరిగిన ఈ కఠినశిల ఎందుకు పనికిరానిదిగా మిగిలిపోయింది.

నీవులేని ఈ జీవితం నాకెందుకు?

నీవులేని ఈ ఉషోదయం నాకేం ఆనందాన్నిస్తుంది?

నీవులేని లోకంతో నాకు పనేమిటి?

అందుకే... అందుకే నీకోసం నేను వచ్చేస్తాను?

ఈ లోకాన్నీ... ఈ సమస్తాన్నీ అందరినీ వదిలి నీకోసం మాత్రమే ఆత్మగా మారి నీ పాదాలచెంత వాలి నిన్ను క్షమాపణ వేడుకుంటాను.

పాప పంకిలమైన నా గుండెను కన్నీటితో అభిషేకం చేసుకుంటాను.

నన్ను నమ్మినందుకు - నన్ను ప్రేమించినందుకు ప్రేమించి అర్పించినందుకు... మోడువారిన గులాబీలా రాలిపోయినందుకు ఫలితాన్ని నేను అనుభవించాలి.

ఎలా? ఎలా?? ఎలా???

జీవితం అనేది ఆశల పల్లకీ చేసి అందులో నిన్ను

# ముద్దుల సంతర్పణ!

జర్మనీలోని రినీలాండ్ అనేచోట సంవత్సరానికి నాలుగు రోజులుపాటు రాత్రింబవళ్లు ముద్దుల సంతర్పణ జరుగుతుంది! యువతీయువకులేకాక, పెద్దవాళ్లుకూడా ముద్దుల ఉత్సవంలో అమితమైన ఉత్సాహంతో పాల్గొంటారు! అందమైన ఆడవాళ్లందర్నీ తనివిదీరా ముద్దాడేస్తారు! అనాదికాలంనుంచి ఈ ఆచారం అక్కడ వుంది. మన ప్రాంతాల్లో ఈ ఆచారం ఎందువలన లేదో?

- కొడిమెల

ఊరేగించాను.

చివరకు...

జీవితం క్షణికమని తేల్చి నన్ను నేలరాల్చాను.

ఇప్పుడు...

నీ జ్ఞాపకాన్ని వెదుక్కుంటూ నీ దగ్గరకు రావాలనుకుంటున్నాను.

నీవు చనిపోయావు. నేను నీ ఆఖరి ఉత్తరం చదివినప్పుడూ... దాన్ని చించి ముక్కలు చేసి కాల్చి పారేసినప్పుడూ... నీవు నన్నూ నా ఫీలింగ్స్‌నీ ఆత్మరూపంలో గమనించే వుంటావు.

కోర్కెలు తీరని ఆడపిల్లలలు ఆత్మలవుతారని ఎక్కడో ఎప్పుడో చదివాను.

నీవు ఆత్మవై నా దగ్గరకు రాకూడదూ? వచ్చి నన్నూ నీతో తీసుకుపోకూడదూ?

నువ్వన్నట్లుగానే నీ ఉత్తరం అందేసరికే భారీగా కట్నం తీసుకుని పెళ్లిచేసుకున్నాను.

స్థాయి, అంతస్తు పెరిగాయి. కానీ, కానీ... పెరగనిదల్లా ఒక్కటే... అదే ప్రేమ. నా మనస్సే నన్ను ఏమార్చినప్పుడు నేనెవరికోసం బ్రతకాలి? నీ ఆఖరి ఉత్తరం చదివి ఒక్క కన్నీటి బొట్టుకూడా నేల రాలలేదు. ఇప్పుడు మనసు వేదనా తరంగంలా ఎగసిపడుతుంది. కన్నీరు వాగులై... సెలయేరై, హృదయంలో ఉరకలు వేస్తుంది. రక్తం అంతా ఇంకిపోయి ప్రాణం నీకోసం తహతహలాడుతుంది.

రా ప్రియతమా... రా! వచ్చి నా పాపాలను ప్రక్షాళనం చేసి నన్ను నీతో తీసుకుపో!

అంతే... ఆ ఉత్తర క్షణం ఆకాశం పైన్నున ఉరిమింది.

ఓ మెరుపు దగదగా మెరిసింది. సెంట్రీ తిరుగుతున్న జాడ వినరావడంలేదు.

శేఖర్ ఉన్న సెల్‌లో ఓ జంఝామారుతంలా క్రమబద్ధంగా పెరిగిన ధ్వని. ఒక్కసారిగా ఆగిపోయింది. మూసుకున్న కళ్లను విప్పి చూశాడు శేఖర్.

ఎదురుగా జ్యోతి... ఆత్మరూపంలో ఉన్న జ్యోతి ఆకారం.

ఆశ్చర్యం... సంభ్రమం... పట్టరాని ఆనందం... అన్నీ కలసి అతడు అలాగే వుండిపోయాడు.

ఆమె మాత్రం నిప్పులుచెరిగే కళ్లతో అతడ్ని తీక్షణంగా చూస్తూ అంది...

''శేఖర్... నావంటి అమాయకురాల్ని మోసం చేసినందుకు నిన్ను నేను శిక్షించబోతున్నాను. నిన్ను ప్రేమించి, అర్పించినందుకు నన్ను నీకుసమర్పించి ఉరిత్రాటికి వేలాడినందుకూ సరైన శిక్ష ఇప్పుడు నేనమలు జరుపబోతున్నాను''

ఆమె కంఠం కంచులా జైలుగదిలో ప్రతిధ్వనించింది.

అతడు మాట్లాడలేదు. ఇప్పటికే పశ్చాత్తాపంతో రగిలిపోతున్నాడు. తన మనసు ఆమెకి నివేదిస్తే నమ్ముతుందా? నమ్మదు. నమ్మదుగాక నమ్మదు.

ఆమె అన్నట్లు తనకు ఆమె విధించబోయే శిక్ష సరైనదైనప్పుడు తనెందుకు వ్యతిరేకించాలి. అందుకే అతడు మౌనం వహించాడు. ఆమె మరింత భయంకరంగా తయారయింది. తెల్లని వస్త్రాల్లో మెరిసిపోతూ కళ్లల్లోంచి రక్తం కారుతున్నట్లుగా వుంది.

ఒక్కో అడుగు ముందుకు వేస్తూ పగలబడి నవ్వుతుందామె. ఆ నవ్వుకి మెదడులో నరాలు చిట్లిపోతాయేమో అన్నంత ఇదిగా వుంది.

అయినా అతడు చలించలేదు.

తనను నమ్మి ప్రేమించి ప్రాణాలు కోల్పోయిన తన ప్రేయసి... తనను తీసుకుపోవడానికి వచ్చింది. అంతే... అతడు కళ్లు మూసుకున్నాడు.

తనను సమీపించబోయే మరణం గురించి అతడికి భయంగా లేదు.

తను కోరుకున్నట్లు తన జ్యోతిద్వారా పొందబోయే మరణం అతడికి మధురంగా వుంది. క్రమంగా అతడ్ని సమీపించిన ఆమె చేతులు అతడి మెడపై బిగుసుకున్నాయ్.

అతడు ప్రతిఘటించడంలేదు. ఆమెనే తలుస్తూ కళ్లు మూసుకున్నాడు.

ఒకటి... రెండు... మూడు...

నాలుక బయటకు వస్తుంది.

గుడ్లు వెళ్లకు వస్తున్నాయ్.

అయినా అతని మనసు కోరుకుంటున్నదొక్కటే.

''ప్రియతమా!

నిన్ను వేధించిన ప్రాణం నీకు నివేదించుకోనీ!

నన్ను నేను కాల్చుకుంటూ...

బూడిదగా మిగిలిపోనీ!''

''నీ ఆఖరి ఉత్తరం పుటల్లో నేను ఓ పుటనై కలిసిపోనీ!

ఈనాటి నా మరణం నీ హస్తాల మధ్య మధురమైపోనీ!

వస్తున్నాను మిత్రమా!

నేనుకూడా ఆత్మనై... నిత్యం నీకు శుశ్రూత చేస్తాను.

నన్ను నమ్మినందుకు ఆ నమ్మకాన్ని అప్పుడైనానిలబెట్టుకుంటాను''